విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 03, ఏప్రిల్ 2023

మలుపు... ప్రమాదాల పుట్టినిల్లు

- చెరువు నీటి కోతకు గురైన రోడ్డు
- నిత్యం రోడ్డు ప్రమాదాలు
- మలుపు వస్తుందంటే తల్లిదండ్రులను తలుచుకోవాల్సిందే
- కన్నెత్తి చూడని అధికారులు

శింగనమల-గార్లదిన్నె రోడ్డు మండల కేంద్రానికి కూత వేటు దూరంలో నమాజ్ కట్ట దగ్గర మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. మలుపు ఉన్న ప్రాంతంలో రోడ్డు వెడల్పు లేనందున చెరువు నీటితో కోతకు గురై వచ్చి పోయే వాహనాలు మలుపుదగ్గరకు వచ్చేంతవరకు కనబడక పోవడంతో మలుపులో నిత్యము ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా కూడా రోడ్లు భద్రతా సిబ్బంది కానీ ప్రజాప్రతినిధులుగాని, అధికారులు గానీ తగిన చర్యలు తీసుకుని రోడ్డు వెడల్పు చేయకుండా అధికారులు అక్కడికెళ్లికన్నెత్తి కూడా చూడకపోవడంతో ప్రమాదాలకు పుట్టినిల్లుగా మారిందని వాహనదారులు మలుపు దగ్గరకు రాగానే గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు.

విశాలాంధ్ర -శింగనమల: రంగ రాయలచెరువు నిండి కొత్తమరవ ఉధృతంగా పారుతుండడంతో పాత మరవ రోడ్డును జేసిబితో రోడ్డు వగలగొట్టి మరవ నీరు పోవుటకు గుంత తీశారు కానీ వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, తెలిసి కూడా జెసిబి తో తొలగించిన రోడ్డును పూడ్చక పోవడం బాధాకరం. శింగనమల చెరువుకొత్త మరువ గత ఆరు నెలల నుండి పారి మరవలో సిమెంటు కాంక్రీట్ రోడ్డు పూర్తిగా పాడైపోయింది. మరవ పారేది నిలిచిపోయినా కూడా మరవలో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో ద్విచక్ర వాహనదారులు నిత్యం కింద పడుతూ అనేకమందికి కాళ్లు చేతులు విరిగి రక్త గాయాలతో ఆసుపత్రుల పాలై అనేకమంది. వైద్యం చేయించుకుని ప్రాణాలతో బయటపడినసంగతి అందరికీ తెలిసినదే నియోజకవర్గ కేంద్రానికి వెళ్లాలంటే మరవలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పూర్తిగా పాడైపోయి నిత్యం ప్రమాదాలకు గురవుతున్నా కూడా అధికారులు పనులు ప్రారంభించకపోవడం శోచనీయమని వాహనదారులు వాపోతున్నారు. వర్షాకాలం దగ్గర పడుతుండడంతో మరవపారి ప్రయాణికుల రాకపోకలకు అడ్డంకిగా మారుతుందని, మండల కేంద్రానికి అధికారులు ప్రజాప్రతినిధులు అనునిత్యం తిరుగుతుంటారని, మరవలో బ్రిడ్జిని నిర్మించాలని అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టలని ప్రజలు కోరుతున్నారు.

20 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని రజక వీధికి చెందిన 20 కుటుంబాలు టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు , మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు . రజకుల సమస్యలను ఎవరు పట్టించుకోవడంలేదని అందుకే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని రజక సంఘం నాయకులు తెలియజేశారు . తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతుందని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని రజక సంఘం నాయకులు తెలియజేశారు .ఈ సందర్భంగా మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ,ఎంపీపీ వేలూరు రంగయ్య రజక కుటుంబాల వారికి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ , తాంద్ర విక్రమ్ ,కిట్టు , శివ , దాదావలి , రజక వీధికి చెందిన వాసు , విశ్వనాథ్ ,లక్ష్మీదేవి , శ్రీకాంత్ ,సూరి ,శివయ్య ,మల్లికార్జున , రమేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అరుణమ్మ ,రాజు , బాలు ఈరన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అసైన్మెంట్ కమిటీలో చేర్చాలి

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని మరుట్ల ఒకటి రెండు, మూడు కాలనీలో భూమి లేని నిరుపేదలు సాగు చేసుకుంటున్నా భూములకు అసైన్మెంట్ కమిటీలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వారు కూడా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకునే భూములకు పట్టలేస్తే వాటి ద్వారా బ్యాంకు నందు రుణాల పొంది వాటి ద్వారా అభివృద్ధి చెందవచ్చు అని వారు అన్నారు. గ్రామాల రైతులకు అసైన్మెంట్ కమిటీలో చేర్చాలి, లేనియెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి కే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాతి దూలం లాగుడు పోటీలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని లింగదహాళ్ గ్రామంలో ఆంజనేయస్వామి ఉత్సవంలో భాగంగా ఆదివారం జిల్లాస్థాయి రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయి రాతి దూలం లాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. రాతి దూలం లాగుడు పోటీల్లో జిల్లా స్థాయి నుండి 11 జతలు పాల్గొన్నాయి. చాబాల గ్రామానికి చెందిన చిన్న కుల్లాయప్ప వృషబాలు 5500 అడుగులు లాగి మొదటి బహుమతి రూ.20,000 గెలుచుకోగా, గడేకల్లు గ్రామానికి చెందిన పుట్ట వేణుగోపాల్ యాదవ్ వృషభలు 5088.6అడుగులు లాగి రెండో బహుమతి రూ.15,000 గెలుచుకుంది. ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన బసన్న వృషబాలు 5000 అడుగులు లాగి మూడో బహుమతి రూ.10,000, పెంచలపాడు గ్రామానికి చెందిన రాకెట్ల భీమ లింగప్ప వృషబాలు 4788 అడుగులు లాగి నాలుగో బహుమతి రూ.8,000, లింగ దహాళ్ గ్రామానికి చెందిన ఎర్రిస్వామి వృషబాలు 4729 అడుగులులాగి ఐదో బహుమతి రూ.5,000 రూపాయలు, దర్గా హొన్నూర్ గ్రామానికి చెందిన వన్నూరు స్వామి వృషబాలు 4046.8 అడుగులు లాగి ఆరో బహుమతి రూ.2,500 గెలుచుకున్నారు. బహుమతులను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగప్ప, నిర్వాహకులు పాల్గొన్నారు.

బ్రాంచ్ ఏదైనా పట్టు సాధిస్తే ఉపాధి సులువు

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం: ఇంజనీరింగ్ కోర్సులో బ్రాంచ్ ఏదైనా సబ్జెక్టుపై పట్టు సాధిస్తే ఉపాధిని సులువుగా అందిపుచ్చుకోవచ్చును జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్ పేర్కొన్నారు. విశాలాంధ్ర ప్రత్యేకం ఇంటర్వ్యూలో ఇంజనీరింగ్ కోర్స్ పై విశ్లేషణాత్మక అంశాలు వివరించారు. ఇంజనీరింగ్ కోర్స్ లో తాము ఎంచుకున్న కోర్సు రాలేదు అని ఆందోళన పడవలసిన అవసరం లేకుండా మినీ డిగ్రీ కోర్సు ద్వారా విద్యార్థులు తమ గమ్య సాధన సాధించుకునే అద్భుత అవకాశాన్ని విశ్వవిద్యాలయం కల్పించిందన్నారు. నిరంతర ప్రణాళిక, కార్యదీక్ష, పట్టుదల, అధ్యాపకుల బోధనను నిరంతరం అధ్యయనం, పుస్తకాలపై పట్టు , పరిశోధాత్మక అంశాలను విశ్లేషించడం, సదస్సులు, సాంకేతికతను సద్వినియోగం చేసుకోగలిగితే విజయ ఫలాలను సాధించవచ్చునని ఉపకులపతి తెలిపారు. ప్రస్తుత కంపెనీల వ్యూహాలకు తగ్గట్టుగా నూతన ఒరవడి, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను దీటుగా ఎదుర్కొనే రీతిలో నిరంతర అన్వేషణ చేపడుతూ.. సమాజ, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు.

ఘనంగా ద వరల్డ్ ఆఫ్ ఇంగ్లీష్ కార్యక్రమం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ లో ద వరల్డ్ ఆఫ్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని విజన్ యాజమాన్యం ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రతి రంగంలో తప్పనిసరి అయిందని, ఇంగ్లీష్ బాష ప్రపంచ భాషగా వెలుగొందుతుంది అని , అందుకు అనుగుణంగా విజన్ హైస్కూల్ లో విద్యార్థుల్లో ఇంగ్లీష్, కమ్యూనికేషన్ పట్ల ప్రావీణ్యం సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు .అందులో భాగంగానే విద్యార్థుల్లో కొన్ని ఆక్టివిటీస్ ద్వారా ఇంగ్లీష్ లాంగ్వేజ్ మీద కొంతమేర పట్టు సాధించామని తెలుపుతూ ప్రదర్శించిన కొన్ని ఆక్టివిటీస్ తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి అన్నారు .విద్యార్థుల ఇంగ్లీషులో చేసిన కొన్ని ఆక్టివిటీస్ తల్లిదండ్రులను ఎంతగానో మంత్ర ముగ్ధులను చేశాయి . ప్రామాణికం కాదని, ఇటువంటి స్కిల్స్ పిల్లల్లో ఉంటేనే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని, దానికోసం క్యాంపస్ లో ఉన్నంతవరకు విద్యార్థులను ఇంగ్లీషులోనే కమ్యూనికేట్ చేస్తున్న విజన్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం నికి యాజమాన్య నికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు...

సర్పంచ్‌కు పరామర్శ

విశాలాంధ్ర-ఉరవకొండ: అనారోగ్యంతో అనంతపురం సన్ రే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెరిమెట్ల గ్రామ సర్పంచ్ యోగేంద్రరెడ్డిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఆదివారం పరామర్శించారు. యోగేంద్ర రెడ్డికి కాలు నొప్పి ఎక్కువ కావడంతో రెండురోజుల క్రితం సన్ రే ఆసుపత్రిలో వెన్నెముకకు సంబంధించిన సర్జరీ చేయించుకున్నారు.

సైకో పాలనలో రాష్ట్రం విచ్ఛిన్నం

- సంక్షేమ పథకాలకు కేరాఫ్ టీడీపీ
- చోరు మోహన్ ఖబడ్దార్
- కార్యకర్తకు అండగా ఉంటాం
- కేతిరెడ్డి అక్రమాలు బయటకు లాగుతా
- టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్

విశాలాంధ్ర-బత్తలపల్లి: సైకో రెడ్డి రాష్ట్రాన్ని విచ్ఛిన్నంగా చేశారని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కనిపెట్టింది తెలుగుదేశం పార్టీ అని జగన్ గుర్తు చేసుకోవాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర ఆదివారం సత్యసాయి జిల్లా బత్తలపల్లికీ చేరుకుంది. ఆయనకు స్థానిక నియోజకవర్గ తెదేపా బాధ్యుడు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా స్వాగతం పలికారు. అనంతరం పాదయాత్ర చేసుకుంటా రావడంతో పోట్లమర్రి, లింగారెడ్డిపల్లి, రాఘవంపల్లి, ముస్టురు గ్రామస్తులు ఆహారతి ఇచ్చి, బాణా సంచాలు పేల్చి స్వాగతం పలికారు. అనంతరం బత్తలపల్లి చేరుకున్న ఆయన విడిది తీసుకొని అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో ఎక్కడైనా అభివృద్ధి జరగలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించకుండా వారిని నిలువు దోపిడీ చేసిన ఘనత చోరుమోహన్ దేనన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీలకు రంజాన్ తోఫా పథకాన్ని అందిస్తుండే వారమని అయితే నేడు ఆ పథకాన్ని రద్దు చేశారన్నారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పింఛన్ అందిస్తామని ప్రగల్భాలు పలికిన హామీ ఇచ్చి వాటిని గాలిలో వదిలిపెట్టారన్నారు. అధికారం కోసం నాడు కోడి కత్తి డ్రామా తన చిన్నాన్నను కూడ హత్యా చేసి ఎదుటివారికి నూకాలని చూశారన్నారు. అయితే

ఇప్పటి వరకు కూడా కేసును పూర్తిస్థాయి విచారించకుండా అడ్డుకుంటున్నారని వివరించారు. సంక్షేమ పథకాలకు కేరాఫ్ గా తెలుగుదేశం పార్టీ నిలిచిందని గుర్తు చేసుకోవాలన్నారు. వాటిని తొలగించి అరకొర సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల ముందర రకరకాల మాయ మాటలు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెదేపా అధికారం లేక వస్తానే పథకాల రద్దు చేస్తుందని వాలంటీర్లు ద్వారా క్షేత్రస్థాయిలో చెప్పిస్తున్నారన్నారు. అలాంటివి తమకు అవసరమా అని ప్రజలను అడిగారు. అలాగే ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అక్రమాలకు నిలయంగా నిలిచి వందలాది ఎకరాలను తన సొంతం చేసుకున్నారన్నారు. తన విలాసాల కోసం 25 వేల ఎకరాల సాగు నీరు అందించకుండా వాటిలో జల్సాలు చేసుకుంటూ ఉన్నారన్నారు. వాటి చుట్టూ 50 ఎకరాల భూమిని కబ్జా చేసి ప్రజలకు అన్యాయం చేశారని వాటిని పరిటాల శ్రీరామ్ చూపించారన్నారు. అలాగే యువతకు ఉపాధి కావాలని ఫ్యాక్టరీని తీసుకువస్తే అధికారంలోకీ వచ్చిన తర్వాత వారిని బెదిరించి అదే భూమిని డబ్బు చెల్లించి తన ఖాతాలోకి వేసుకున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కూడా తన అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. వాటిని నేను నిరూపిస్తానని వెంటనే నీవు రాజీనామా చేస్తావా అని కేతిరెడ్డికి సవాల్ విసిరారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారిని చిత్రహింసలకు గురి చేసి ఇబ్బందులు పెట్టడం ఏమిటది ప్రశ్నించారు. బీసీలకు ఉన్న రిజర్వేషన్లను రద్దుచేసి 20శాతం బిసి యువకులకు ఉద్యోగాలు లేకుండా చేసిన ఘనత కేవలం ఈ చోరు మోహందేనన్నారు. చిత్రావతి నుంచి అక్రమంగా రోజు కర్ణాటక ఇసుకను తరలిస్తూ రూ. లక్షలు డబ్బులు దండుకుంటున్నారన్నారు. ఇలాంటివారు మన రాష్ట్రంలో పాలకుల అవడం దురదృష్టకరమన్నారు. ధర్మవరం నియోజకవర్గానికి యువకుడు ఉత్సాహవంతుడు పరిటాల శ్రీరామ్ మీకు అండగా ఉంటాడని ఎలాంటి సమస్య వచ్చినా కూడా ఎదుర్కొనే సిద్ధంగా ఉన్నాడన్నారు. కావున మీరు కూడా ఆయనకు అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి, కందికుంట, పల్లె రఘునాథ్ రెడ్డి, నిమ్మల కిష్టప్ప, ధర్మవరం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, సవితమ్మ, బండారు శ్రావణి, తెలుగు మహిళ అధ్యక్షురాలు నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులు ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి

విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం : నిరంతర అధ్యాపకులుగా సాంకేతిక ఒరవడిను ఒడిసి పట్టుకొని ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వి. సుజాత పేర్కొన్నారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం లో ఇంట్రడక్షన్ టు ఎమ్మెల్ , ఎన్ ఎల్ పి అనే అంశంపై అధ్యాపకులకు మూడ్రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. సులభతర విద్యా బోధన, అవగాహన, పరిశోధన, కంపెనీల వ్యూహాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను , బావ వ్యక్తీకరణ ను మెరుగుపరిచేందుకు ఉజ్వల భవితకు బాటలు వేసిన వారు అవతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాకల్టీ డెవలప్ మెంట్ ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి , ఆచార్య ఎ. సురేష్ బాబు , డాక్టర్ బి. లలిత , డాక్టర్ కె.యఫ్. భారతి , వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. భవాని , అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఏషియన్ సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఛాంపియన్షిప్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-రాప్తాడు: జపాన్ లోని కోచి లో జూన్ 21 నుండి 24 వరకు జరిగనున్న ఏషియన్ సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఛాంపియన్షిప్ పురుషుల జూనియర్, జూన్ 25 నుండి 28 వరకు జరిగే పురుషుల సీనియర్ పోటీలలో పాల్గొనే జట్ల ఎంపికలు సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ఆర్డిటి అనంత క్రీడా గ్రామంలో ప్రారంభమయ్యాయి. ఈ ఎంపికలు ఏప్రిల్ 2,3 తేదీలలో జరుగుతాయని ఏపీ సాఫ్టుబాల్ సీఈఓ సి.వెంకటేసులు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభ ఉన్న సాఫ్ట్ బాల్ క్రీడాకారులు జూనియర్ విభాగంలో 100 మంది సీనియర్ విభాగంలో 105 మంది పాల్గొన్నారన్నారు. ఈ ఎంపికలు సాఫ్టుబాల్ ఇండియా సీఈఓ ప్రవీణ్ అనోకర్, దేశ్పాండే, శ్నేతృత్వంలో ఈ ఎంపికలు జరుగుతున్నాయి. ప్రవీణ్ అనోకర్ మాట్లాడుతూ ఎంపికైన ఈ జట్లకు ఏప్రిల్ 15 నుండి 25వ తేదీ వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో మొదటి కోచింగ్ క్యాంపును, రెండవ కోచింగ్ క్యాంపును పాండిచ్చేరిలో, మూడవ కోచింగ్ క్యాంపు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో, నాలుగవ కోచింగ్ క్యాంపును ఢిల్లీ లో నిర్వహించి అక్కడి నుండి ఈ రెండు జట్లు జపాన్ దేశానికి పయనమవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్, కర్నూలు జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్, సీనియర్ క్రీడాకారుడు బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మంచి ఇస్తామని 2019 ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు కావస్తున్నా ఆదిశగా చర్యలు చేపట్టలేకపోయారని సీపీఐ అనుబంధం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి విమర్శించారు.ఈమేరకు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో వ్యాకాస జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆసంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కేశవ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇంటి స్థలం మంజూరు చేసి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ మాట తప్పి మడమ తిప్పడం సిగ్గు చేటన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి వారికిచ్చిన ఖాళీ పట్టా స్థలాల్లో వెంటనే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయలు ఇవ్వటమే కాకుండా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని ఇసుక ,కంకర ,సిమెంట్, స్టీలు ప్రభుత్వమే లబ్ధిదారులకు ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఈ నెల 3,4, తేదీల్లో జిల్లా వ్యాప్తంగా గ్రామ సచివాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలను వెలికి తీసి వాటిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10 న డ్వామా కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నామని జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ.సంఘం నాయకులు,ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పెద్దయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు, దేవేంద్ర, సహాయ కార్యదర్శులు నాగమణి ,నాగరాజు, సంగప్ప, జిల్లా నాయకులు తరిమేల రామాంజనేయులు, ఎర్ర పోతన్న, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

లక్షాధికారులను చేయడమే సీఎం లక్ష్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: మహిళలను లక్షాధికారులు చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం వజ్రకరూరు మండల కేంద్రంలో వైయస్సార్ ఆసరా మూడో విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే తో పాటు పార్టీ జోనల్ అధ్యక్షుడు వై.ప్రణయ్ రెడ్డి, హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని మహిళల అభ్యున్నతికి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన, ఇవ్వని హామీలను సైతం అమలు చేసిన ఘనత ఒక్క జగన్ దక్కుతుందన్నారు.వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, సున్నా వడ్డీ ద్వారా మహిళలను ఆదుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మండలంలోని 724 సంఘాలు, 7,355 మంది మహిళా సభ్యులకు 4 కోట్ల 89 లక్షల 53 వేల 536 రూపాయల మెగా చెక్కును వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: జనం గుండెల్లో జగనన్న ఉన్నాడని ఆయన్ను ప్రజలు ఎల్లప్పుడు ఆశీర్వదిస్తుంటారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య పేర్కొన్నారు. ఆదివారం

స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅథిలులుగా హాజరైయారు. ఈ సందర్భంగా 14094 మందికి రూ.8.3 కోట్ల వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ చేశారు. రాయదుర్గం పట్టణం బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 3వ విడత చెక్కుల పంపిణీ సభకు రాయదుర్గం పట్టణం, మండల పరిధిలోని 14094 మంది మహిళలకు రూ.8.3 కోట్ల చెక్కును అందజేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 03, ఏప్రిల్ 2023

ఎన్టీఆర్ అన్నక్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయం నందు 5 రూపాయలకే 42 వరోజులుగా ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ వద్ద భోజనం ఏర్పాటుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు పేదలకు కడుపునిండా అన్నము పెట్టాలని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకము చేసినప్పుడు రెండు రూపాయల కిలో బియ్యాన్ని ఇచ్చి అందరి మనసులలో చిరస్థాయిగా నిలిచినందున నేటికీ కూడా ఎన్టీఆర్ ను పేద ప్రజలు గుండెల్లో పెట్టుకొని పూజిస్తున్నారని, అందువలన ఆయన అడుగుజాడలలో నడవాలని, చంద్రబాబు యొక్క ఆశయం నెరవేర్చుటకు అన్న క్యాంటీన్ స్థాపించామని, పట్టణానికి పనికి వచ్చేవాళ్లు ఆటో డ్రైవర్లు మరియు చిన్న చిన్న పనులు చేసుకునే కార్మికులు చిన్న చిన్న వ్యాపారస్తులు 5 రూపాయలకే అన్నా క్యాంటీన్లో కడుపునిండా అన్నం తింటున్నారని, ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, వాసుదేవ రెడ్డి, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, వెంకటేశులు, శివ నాయక్, వాలంటీర్లు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతి అయిన నేరదు తోట పరిశీలన

విశాలాంధ్ర-సికేపల్లి: శనివారం ఇవ్వగలం పాదయాత్ర కోసం వచ్చిన వారు సమీపానగల వైసిపి నాయకుడు తోటకు నిప్పు పెట్టడంతో పంట చేతికొచ్చే సమయంలో తోటలోని నేరేడు కాలిపోయాయి. రైతు తీవ్రంగా ఆర్థికంగా దెబ్బ తిన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదివారం మండలంలోని చందమూరు గ్రామంలోని రైతు ఆదినారాయణ రెడ్డి తోటను పరిశీలించారు. చెన్నేకొత్తపల్లి మండలం చందమూరు గ్రామం నందు రైతు ఆదినారాయణరెడ్డికి చెందిన తోటలో 60 అల్ల నేరేడు చెట్లకు లోకేష్ యువదళం నిప్పుపెట్టింది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు లోకేష్ పాదయాత్ర అలా వెళ్లగానే వెనుక ఉన్న యువదళంలోని కొందరు ఆదినారాయణరెడ్డి తోటలోకి ప్రవేశించి అల్ల నేరేడు చెట్లకు నిప్పు పెట్టారు అని బాధితులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదివారం తోటను పరిశీలించి బాధితుడితో మాట్లాడారు. రైతు ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ లోకేష్ అలా ముందు వెళ్లగానే వెనుక ఉన్న కొందరు తన తోటలోని అల్ల నేరేడు చెట్లకు నిప్పు పెట్టారని వాపోయాడు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో లోకేష్ రెచ్చగొడుతూ చిచ్చు పెట్టాడు. టెంట్ వేసుకున్న చోట, మీటింగ్ పెట్టుకున్న చోట ఏమి జరుగుతోందో గమనించుకుంటే ఆయనకు మంచిది. నీ మనుషులో, మీటింగ్ వచ్చిన మనుషులో ఇలా అల్ల నేరేడు చెట్లకు నిప్పుపెట్టడం ఎంత వరకు సమంజసం. ఇలాంటి చర్యలకు పాల్పడకూడదనే తెలివి నీకుండాలి. మీకు తెలీకుండా జరిగి ఉంటే వారికైనా బుద్ధి చెప్పండి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోండి. బాధిత రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే రైతుకు హామీ ఇచ్చాడు.

ప్రజలకు సేవ చేయడంలోనే తృప్తి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పేద ప్రజలకు సేవ చేయడంలోనే తృప్తి ఉందని యువర్ ఫౌండేషన్ అధ్యక్ష,కార్యదర్శులు వై కే. శ్రీనివాసులు, సుంకు సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో యువర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో శ్రీ చక్ర హాస్పిటల్ కర్నూలు వారిచే ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అనేక సేవా కార్యక్రమాలకు ప్రజల నుండి స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో కంటి శుక్లములు గల వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి,అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ/ ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత శిబిరంలో నూరు మంది కంటి రోగులు హాజరుకాగా అందులో 40 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు వీరందరిని కర్నూల్ శ్రీ చక్ర హాస్పిటల్కు ఇదే రోజున పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆడిటర్ అంబటి పనిరాజ్ గుప్తా-అనంతపురం వారు హాజరు కావడం జరిగిందన్నారు. శిబిర దాతలుగా అంబటి పనిరాజ్ ఆడిటర్ అండ్ టాక్స్ కన్సలెంటు, అంబటి కిరణ్ కుమార్ చార్టెడ్ అకౌంటెంట్- కమలానగర్ అనంతపూర్ వారు వ్యవహరించడం పట్ల దాతలకు యువసేన వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ- జయరాం, క్యాంపు చైర్మన్ డాక్టర్ సుబ్బారావు, పోలా ప్రభాకర్, చాంద్ బాషా, రమేష్ బాబు, షీలా నాగేంద్ర, శ్రీ చక్ర హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమలు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందువల్ల పరీక్షా కేంద్రాల వద్ద మరియు చుట్టుపక్కల 200 మీ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై శ్రీధర్ తెలిపారు. పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 100 మీటర్ల దూరంలో సెల్ఫోన్లు వాడకం నిషేధం విధించడం జరిగిందన్నారు. 144వ సెక్షన్ అమలులో ఉండటంవలన పిల్లల తల్లితండ్రులు కానీ, బయటి వ్యక్తులు కానీ ఎవరు ఆ ప్రాంతంలో తిరగరాదన్నారు. కేవలం చీఫ్ ఎగ్జామినర్ మాత్రమే మొబైల్ యాక్సెస్ కలిగి ఉంటారు. ఎటువంటి మెటీరియల్ ఫోటోకాపీని అనుమతించకుండా అన్ని జిరాక్స్ సెంటర్ లు ప్రతి దినము మధ్యాహ్నం వరకు మూసివేయవలయున నీ ఆదేశించారు. ఎవరైనా తెరిచిన ఎడల వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్షా సమయానికి ముందే పరీక్ష కేంద్రం చేరుకోవాలి, సమయము దాటిన తరువాత పరీక్ష కేంద్రము లోకి అనుమతించబడదన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు నియమ నిబంధనలను తూచా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నందున పరీక్షా కేంద్రాలకు నిర్ణీత గడువులోపు విద్యార్థులు చేరుకోవాలని ఎస్సై లింగన్న, ఎంఈఓ వెంకటరమణా నాయక్ తెలిపారు. పరీక్షలు జరుగు సెంటర్ల వద్ద 100 మీటర్ల పరిధి వరకు సెల్ ఫోన్ నిషేధించడం జరిగిందన్నారు. 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రంలోకి చీఫ్ ఎగ్జామినర్ కు మాత్రమే సెల్ ఫోన్ ని అనుమతిచ్చిందన్నారు. పరీక్ష జరిగే సమయంలో ఆయా మండల కేంద్రాల్లో జిరాక్స్ నెట్ సెంటర్లు బంధు చేయాలని సూచించారు. ఉదయం 9:30 నుండి 12:45 వరకు పరీక్షలు జరుగుతున్నందున ఆయా కేంద్రాలలో ఏర్పాటు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కొత్తచెరువులోని బాలుర బాలికల స్కూల్లో జరిగే ఈ రెండు కేంద్రాల్లో 440 మంది పరీక్షలు రాయనున్నారు.

బ్రహ్మోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 27వ తేదీ నుండి మే 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఆ బ్రహ్మోత్సవాలను ప్రతి ఒక్కరూ తిలకించి విజయవంతం చేయాలని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి దాశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల విజయవంతముకు దాతలు, ఉభయ దాతలు, భక్తాదులు, ప్రతి ఒక్కరూ కూడా భాగస్వామ్యము ఐ విజయవంతం నకు కృషి చేయాలని తెలిపారు. మే మూడవ తేదీ రథోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఈ రథోత్సవంలో గతంలో మాదిరిగానే తేరు ఎక్కి, దైవదర్శనమునకు ఎవ్వరికీ కూడా అనుమతించబడదని తెలిపారు. వైస్ చైర్మన్ కుండా చౌడయ్య, ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ మేనేజర్ రామశాస్త్రి, ఆలయ అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, పాలకవర్గ సభ్యులు, దాతలు,ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడుగా రాజేష్

విశాలాంధ్ర-అమడగూరు: సత్య సాయి జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల నూతన కమిటీ ఎంపికలో భాగంగా శ్రీసత్య సాయి జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశంలో శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడుగా అమడగూరు మండలం జౌకల కొత్తపల్లి జెడ్పీ హైస్కూల్ చెందిన రాజేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయమ ఉపాధ్యాయుడు రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు,మరియు అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మురార్జీ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.అందులో భాగంగానే శ్రీ సత్యసాయి జిల్లా వ్యాయమ ఉపాధ్యక్షుడిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పిఈటి రాజేష్ పేర్కొన్నారు.

సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ జట్ల ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-రాప్తాడు: జపాన్ లోని కోచి లో జూన్ 21 నుండి 24 వరకు జరిగనున్న ఏషియన్ సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఛాంపియన్షిప్ పురుషుల జూనియర్, జూన్ 25 నుండి 28 వరకు జరిగే పురుషుల సీనియర్ పోటీలలో పాల్గొనే జట్ల ఎంపికలు సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ఆర్డిటి అనంత క్రీడా గ్రామంలో ప్రారంభమయ్యాయి. ఈ ఎంపికలు ఏప్రిల్ 2,3 తేదీలలో జరుగుతాయని ఏపీ సాఫ్టబాల్ సీఈఓ సి.వెంకటేసులు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభ ఉన్న సాఫ్ట్ బాల్ క్రీడాకారులు జూనియర్ విభాగంలో 100 మంది సీనియర్ విభాగంలో 105 మంది పాల్గొన్నారన్నారు. ఈ ఎంపికలు సాఫ్టబాల్ ఇండియా సీఈఓ ప్రవీణ్ అనౌకర్, దేశ్పాండే, శ్నేతృత్వంలో ఈ ఎంపికలు జరుగుతున్నాయి. ప్రవీణ్ అనౌకర్ మాట్లాడుతూ ఎంపికైన ఈ జట్లకు ఏప్రిల్ 15 నుండి 25వ తేదీ వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో మొదటి కోచింగ్ క్యాంపును, రెండవ కోచింగ్ క్యాంపును పాండిచ్చేరిలో, మూడవ కోచింగ్ క్యాంపు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో, నాలుగవ కోచింగ్ క్యాంపును ఢిల్లీ లో నిర్వహించి అక్కడి నుండి ఈ రెండు జట్లు జపాన్ దేశానికి పయనమవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్, కర్నూలు జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్, సీనియర్ క్రీడాకారుడు బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలను తప్పక పరిష్కరిస్తాను

ఎమ్మెల్యేగా పరిటాల శ్రీరామ్‌ను ప్రకటించిన నారా లోకేష్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ధర్మవరం నియోజకవర్గ సమస్యలన్నింటిని కూడా తప్పక పరిష్కరించే దిశలో తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం తన పర్యటనలో భాగంగా సిఎన్బి గ్రాండ్ వద్ద వివిధ విభాగముల నాయకులతో, వివిధ సంఘాల, వివిధ వృత్తుల ప్రతినిధులతో, వారు సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోయ సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి పైగా వాల్మీకి బోయ జనాభా ఉందని, వాల్మీకులకు కులవృత్తి లేక కూలి పనులు, చిరు వ్యాపారులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అంతే కాకుండా సామాజికంగా ఆర్థికంగా వాల్మీకులు బోయలు వెనుకబడి ఉన్నారని ఇతర రాష్ట్రాలలో మాదిరిగా ఎస్టీ జాబితాలో చేర్చాలని నాయకులు నారా లోకేష్ దృష్టికి తీసుకొని వచ్చారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని పొడరాలపల్లి జిల్లేడు బండ ప్రాజెక్టు ముంపు బాధితులను యువ నేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. ప్రాజెక్ట్ అనుమతి పోగ మిగిలిన సాగు భూమిలో మామిడి చీని జామ పూల చెట్లు పెంచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, మమ్ములను పట్టించుకునే నాధుడే లేదని వారు ఆవేదనను నారా లోకేష్ కు తెలిపారు. పొడరాలపల్లి వాసులు ఎక్కువగా భూములు కోల్పోతున్నారని, భూ సేకరణ పై రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని వారు వాపోయారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం మాకు ఎకరాకు 30 లక్షలు పరిహారం ఇప్పించేలా మాకు న్యాయం చేయాలని వారు కోరారు. స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ నిర్వాసితులకు పరిహారం అందించడంలో ముఖ్యమంత్రి శ్రద్ధ చూపడం లేదని మా ప్రభుత్వ ద్వారా అందరికీ న్యాయం జరిగేలా తప్పక న్యాయం చేస్తారని తెలిపారు. భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందిస్తామని తెలిపారు. అవసరమైతే తెలుగుదేశం పార్టీ పక్షాన నిర్వహిస్తుల సమస్యను అసెంబ్లీ మండల కి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం పట్టు వస్త్రం పై ఇవ్వగలం పాదయాత్ర అమ్మవారి చిత్రపటమును నారా లోకేష్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల నాయకులు, వేలాదిగా ప్రజలు కార్యకర్తలు, పాల్గొన్నారు.

నారా లోకేష్ ను కలిసిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: నారా లోకేష్ యువగలం పాదయాత్రలో భాగంగా ధర్మవరం కు విచ్చేసిన సందర్భంగా ఆయన క్యాంపు వద్ద కొత్తచెరువు మండల టిడిపి మైనార్టీ విభాగపు అధ్యక్షులు సైకిల్ షాప్ బాబా నారా లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి టిడిపి గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు.కదా ఎన్నికల్లో మైనార్టీలు అధిక సంఖ్యలో వైసిపి ప్రభుత్వానికి ఓటు వేసినా కూడా ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీలకు పెద్దపీట వేయాలని ఆయన కోరారు. అనంతరం వినతి పత్రం ఆయనకు అందజేశారు.

పాదయాత్రలో పాల్గొన్న మహిళ నేత

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆదివారం ధర్మవరం నియోజక వర్గంలో జరుగుతున్న నారా లోకేష్ యువగలం పాదయాత్ర పాల్గొని తమ యొక్క సంఘీభావాన్ని తెలియజేశారు. ధర్మవరం మండలం నుండి లోకేష్ బాబుతో కలిసి బత్తలపల్లి వరకు పాదయాత్ర లో పాల్గొన్నారు. ఆమెతోపాటుగా మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, వెంకటేశులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల కోసం పని చేస్తా..!

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : నా ప్రాణం ఉన్నంతవరకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తూ ఉంటానని రాప్తాడు ఎమ్మెల్యే తో పూర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చెన్నచెన్నేకొత్తపల్లి లో ఆసరా మూడవ దశ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు విచ్చేశారు. డెయిరీ సభ్యుల డబ్బులు తిన్నానంటున్న పరిటాల సునీతమ్మా నీ మొగుడి మీద ఒట్టేసి చెప్పు కాణిపాకం వినాయకుడి మీద అయినా ఒట్టేసి చెప్పు అని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సవాల్ విసిరారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల కుటుంబం 25 ఏళ్లలో చేయలేని పనులను నేను నాలుగేళ్లలో చేశానని గర్వంగా మీ ఎమ్మెల్యేగా, మీ అన్నగా, తమ్ముడిగా చెబుతున్నా చేసింది చెప్పుకునే ధైర్యం నాకుందన్నారు. పాడి రైతుల డబ్బు రోజుకు రూ. 2 కోట్లు చంద్రబాబు తినలేదా అని ప్రశ్నించారు. వైఎస్సార్ ఆసరా మూడో విడతకు సంబంధించి చెన్నేకొత్తపల్లి మండలంలో 9,271 మంది లబ్ధిదారులకు రూ. 8.95 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి మైలారపు గోవిందరెడ్డి, ఎర్రనిపల్లి నారాయణస్వామి, ఎస్టిడి శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మండల వైస్ నరసింహారెడ్డి, మనేరు నరసింహులు తో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత

పాఠశాలలో తుమ్మల, మహమ్మదాబాద్, జవకల కొత్తపల్లి, మోడల్ స్కూల్, కేజీబీవీ, లలో గల 157 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు చీఫ్ ఎగ్జామినర్ శివ కృష్ణ కిషోర్, డి వో సుధాకర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం, ఫ్యాన్లు లైట్ల సదుపాయం కలిగించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ వెంకటనారాయణ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద చుట్టుపక్కల 100మీ పరిధిలో మొబైల్ ఫోన్లు నిషేధమని,పరీక్షా కేంద్రాల వద్ద మరియు చుట్టుపక్కల 200 మీ పరిధిలో 144 సి ఆర్ పి సి సెక్షన్ అమలులో ఉండటంవలన పిల్లల తల్లితండ్రులు కానీ బయటి వ్యక్తులు కానీ ఎవరు తిరగకూడదని, ఎటువంటి మెటీరియల్ ఫోటోకాపీని అనుమతించకుండా విద్యార్థిని విద్యార్థులు పరీక్షా సమయానికి ముందే పరీక్ష కేంద్రం చేరుకోవాలని ఆయన తెలియజేశారు.

నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: సత్యసాయి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ(పిఈటి) నూతన కార్యవర్గమును ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నుకోవడం జరిగిందని ఉమ్మడి జిల్లా పిఈటి ప్రెసిడెంట్ మురార్జి యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎల్. నాగరాజు అధ్యక్షతన సత్యసాయి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా చోళ సముద్రం పిడి శివకుమార్ ను, కార్యదర్శిగా తలమర్ల పిడి వెంకటేష్ ను, ఎన్నుకోవడం జరిగిందన్నారు. గౌరవ అధ్యక్షులుగా రామకృష్ణ, గౌరవ చైర్మన్ గా ఓబులేసు ను, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవీంద్ర నాయక్, వైస్ ప్రెసిడెంట్లుగా రాజేష్, రమేష్, వెంకటరమణ నాయక్,జాయింట్ సెక్రటరీగా నరసింహమూర్తి, సూర్యనారాయణ, శివకుమార్ లను కోశాధికారిగా రామకృష్ణ ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకంతో పెద్దలు నాకు బాధ్యతను అప్పజెప్పడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.జిల్లావ్యాప్తంగా పిఈలు,పిడీలు పడుతున్న ఇబ్బందులను పెద్దల దృష్టికి,అధికారుల దృష్టికి వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లాలోని పీఈటీలు పీడీలు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ హుస్సేన్ పురంలో శనివారం రాత్రి ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 6 మంది పేకాట రాయులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ9100 స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ ఆనిమేటర్ మృతి

విశాలాంధ్ర-మడకశిర : చందకచర్ల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున విషాద ఛాయలు నెలకొన్నాయి. దీనికి కారణం గతంలో చందకచర్ల గ్రామంలోని డ్వాక్రా సంఘాలకు యానిమేటర్ గా విధులు నిర్వహించిన చల్లా పల్లి అశ్వర్థ రెడ్డి ఆదివారం తెల్లవారుజామున స్వర్గస్తులైనారు.

చందకచర్ల డ్వాక్రా మహిళలకు సొంత అన్నలా ఉంటూ చదువురాని, మహిళలకు బ్యాంకు లావాదేవీల్లో గాని, డ్వాక్రా సంఘాలకు సంబంధించినటువంటి విషయాల్లో గాని, గ్రామంలోని మహిళలందరికీ చేదోడు వాదోడుగా ఉన్న అశ్వర్థ రెడ్డి ఇక లేడు అన్న విషయాన్ని ఆ గ్రామ మహిళలు జీర్ణించుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. పార్టీలకతీతంగా గ్రామంలోని ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన మృతదేహానికి ఘన నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

మంత్రిని కలిసిన జోనల్ ఇంచార్జీ

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: రాష్ట్రమంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రా

రెడ్డి ని పంచాయితీ జోనల్ ఇంచార్జీ రమణారెడ్డి ఆదివారం తిరుపతిలోని తననివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. పంచాయతీరాజ్ జోనల్ ఇంచార్జీగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవుఎన్నికల్లో వైకాపాను అధికారంలోకి తీసుకురావడానికి కృషీచెయ్యాలని మంత్రి తెలిపారన్నారు. వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, యువనాయకులు సానె యనమల హరినాథ్ రెడ్డిలున్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళదాం

విశాలాంధ్ర -పుట్టపర్తి : వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళదామని శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏ ఏ అభివృద్ధి పనులు ఎప్పుడు జీవోలు తెచ్చినది, చేపట్టిన పనులు గురించి మీ అందరికీ జీవో ప్రతులను ఇస్తానని ఇదే విషయాన్ని గ్రామాల్లో రచ్చకట్ట దగ్గర ప్రజలతో చర్చించాలన్నారు. మీసాలు దువ్వడం, తొడలు కొట్టడం మనకొద్దని, నిన్న పట్టణంలో సత్యమ్మ గుడి దగ్గర జరిగిన సంఘటన దురదృష్టకరమని, గ్రామాల్లో ఎలాంటి కవ్వింపు చర్యలకు పోకుండా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్లు తిప్పన్న, శ్రీలక్ష్మి, పుడా చైర్పర్సన్ లక్ష్మీ నరసమ్మ, ఎంపీపీ ఏవి రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, కన్వీనర్ రంగారెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బట్టల దుకాణం దగ్ధం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎర్రగుంట 25 వ వార్డు ప్రియాంక నగర్ లో ఆదివారం సవేరా పెట్రోల్ బంక్ ఎదురుగా గల ఫీటు క్రియేషన్స్ మెన్స్ వేర్ రెడీమేడ్ షాప్ లో ఆదివారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో బట్టలు పూర్తిగా దగ్ధం కావడంతో ఆరు లక్షల వరకు నష్టం రావడం జరిగిందని బాధితుడు ప్రశాంత్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ ఉన్నారని, జీవనోపాధి నిమిత్తం సొంత ఇంటిని బ్యాంకులో కుదువ పెట్టి, వచ్చిన రుణము ద్వారా వ్యాపారం చేసే వాడిని తెలిపారు. అనుకోకుండా ఈ ప్రమాదం జరిగిన పట్ల తన కుటుంబం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. కావున ప్రభుత్వం నన్ను ఆదుకోవాలని కోరారు. తదుపరి సమాచారం అందుకున్న ఆ వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేశులు చేరుకొని షాపులో దగ్ధమైన బట్టలను పరిశీలించి, తన వంతుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు 20వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందించి, మానవతను చాటుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు కౌన్సిలర్కు కృతజ్ఞతలు తెలియజేశారు.

వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు... వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని గునిపల్లి సమీపంలోని హంద్రీనీవా కాలవ బ్రిడ్జిపై అతివేగంతో బస్సు ద్విచక్ర వాహనం

ఢీకొనడంతో కృష్ణాపురం గ్రామానికి చెందిన శ్రీనాథ్ 42 అనే వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై నరసింహుడు తెలిపిన వివరాలు ముదిగుబ్బ నుంచి బుక్కపట్నం వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ అజాగ్రత్త వలన అతివేగంతో పుట్టపర్తి నుంచి సొంత గ్రామానికి వెళ్తున్న శ్రీనాథ్ ద్విచక్రవాహాన్ని హంద్రీనీవా కాలువ బ్రిడ్జిపై అతివేగంగా డి కొనడంతో తీవ్ర గాయాలైన వ్యక్తిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఒకే ధరతో ఫిల్టర్ వాటర్ అందించాలి

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని వాటర్ ప్లాంట్స్ యజమానులు అందరూ కూడా నాణ్యమైన నీటితో పాటు ఒకే ధరతో ఫిల్టర్ వాటర్ ను పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ప్లాంట్స్ ఓనర్స్ తో మీటింగ్ నిర్వహించడం జరిగినది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సదరు మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశంలో, పురిఫైడ్ వాటర్ సరఫరా చేస్తున్నటువంటి ఆటోల యొక్క మైకు సౌండ్ ను తగ్గించి ఆటోలను నడపాలని, ఐ ఎస్ ఐమార్కు కలిగినటువంటి ఫిల్టర్లు మాత్రమే ఉపయోగించుట, వాటిని క్రమం తప్పకుండా శుద్ధి చేయాలన్నారు. నీటిని శుద్ధి చేయు యంత్రాలను రెగులర్ గా శుద్ధి చేయుట, నీటి నిల్వ ఉంచే టాంక్ లను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వాటర్ ప్లాంట్ నిర్వాహకులు మున్సిపల్ వారి ట్రేడ్ లైసెన్స్ ను తప్పని సరిగా పొందాలని, వాటర్ పాకెట్స్ నిషేదం పై వాటర్ ప్యాకెట్ తయారీ ని తక్షణమే నిలిపివేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, వాటర్ ప్లాంట్స్ యజమానులు, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.